ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 10 | జూన్ | 2025 | పేజీలు: 7

# అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

కలెక్టర్‌తో మొర పెట్టుకున్న కేశవ పట్నం గ్రామస్తులు



3

# అడెల్లుకు అంతిమ వీడ్కోలు

-నేల కొరిగిన ఎర్రమందారం.. -పొచ్చెర వీధులన్నీ ఎరుపుమయం
-అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర .. ముగిసిన మూడు దశాబ్దాల పోరాటం
-ఎటు చూసినా ఎర్ర జెండాలు.. -విప్లవ నినాదాల హెూరు
-ఖనిజ సంపద కోసమే కగర్.. -ఆపరేషన్ ను ఆపివేయాలి
-వేలాదిగా తరలివచ్చిన జనం .. -జేజేలు పలికిల జనం నీరాజనం
-విప్లవ గీతాలు ఆటపాటలతో అంతిమయాత్ర
-కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు పిలవాలి జరపాలి
-విప్లవ అభినందనలతో వీడ్కోలు.. -ప్రజా పోరాటంలో ప్రాణాల త్యాగం
-నివాళి అర్పించిన స్థానిక ఎమ్మెల్యే
-అడెల్లు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ
-అడెల్లు అమర్ రహే.. -బోథ్ ప్రాంత మితవాద మేధావులు



బోథ్, జూన్ 9 (ప్రజా జ్యోతి) ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పోరాటాల పురిటి గడ్డ ముఖ్యంగా ఇంకా బోథ్ ప్రాంతం చైతన్యవంతమైనది. ఇటువంటి ప్రాంత ఎరుపుయోధుడి ప్రస్థానం ఇక ముగిసింది. దశాబ్దాల కాలం పాటు సాగిన పోరాట చైతన్య ఎర్ర కుసుమం అలసింది. విప్లవ నాయకుడికి అమర్ రహే నినాదాలు హెూరెత్తాయి. విప్లవ గళం మూగబోయింది. తమ స్థానిక నేలకు చెందిన గొంతుకకు తుది వీడ్కోలు పలికెందుకు జనం బారులు తీరారు. నిస్వార్థ సేవకు నిండైన మనసుతో నీరాజనం పలికారు. బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన మావోయిస్టు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కగర్ ఆపరేషన్ లో చత్తీస్గఢ్ రాష్ట్రంలోని ఇంద్రావతి నది పరివాహక ప్రాంత నేషనల్ పార్క్ ఎన్కౌంటర్లో మృతి చెందారు. దాదాపు మూడున్నర దశాబ్దాల ఉద్యమ ప్రస్థాన పోరాటం తాడిత పీడిత ప్రజల కోసం ఆరాటం సాయుధ మార్గం పోరాటం ముగిసింది. ఈ క్రమంలోని సోమవారం మైలారపు అడెల్లు అంత్యక్రియలను కడసారి చూసేందుకు తరలివచ్చిన వేలాది జనం అశ్రు నయనాల మధ్య అంతిమయాత్ర కొనసాగి ముగి సాయి. ఈ క్రమంలోనే స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అడెల్లు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకునేలా తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే అంతిమయాత్ర సమయంలో పొచ్చెర గ్రామ ప్రధాన దారి పొడవునా ఎర్రజెండాలతో ఎరుపుమయంగా నిండిపోయింది. ముఖ్యంగా ఒకవైపు విప్లవ నినాదాల హెూరు మరోవైపు విప్లవ గీతాలు ఆటపాటలతో అంతిమంగా యాత్ర కొనసాగింది. అడెల్లు అమర్ రహే అంటూ విప్లవ జోహార్లు అర్పించిన జనం. అంతేకాకుండా ప్రజా సంఘాలు పౌర హక్కుల నేతలు బోథ్ ప్రాంత మితవాద మేధావులు సైతం ఖనిజ సంపద కోసమే కగర్ ఆపరేషన్ చేపట్టినట్లు విమర్శించారు. ఇప్పటికైనా శాంతి చర్చలకు పిలిచి జరపాలని కగర్ ఆపరేషన్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పోరాటంలో ప్రాణాలను త్యాగం చేసిన అడెల్లు ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు పేర్కొన్నారు.




## ఖానాపూర్ బస్టాండ్‌లో

# బోనొఫిక్స్ కలకలం

### మత్తుకు వినియోగిస్తున్న యువత

ఖానాపూర్ జూన్ 9(ప్రజా జ్యోతి) మద్యం గంజాయి కొకెన్స్ హెర్ ఆయిన్ లాంటి వాటితో మత్తుకు బానిస అవుతున్న యువత కొత్త తరహాలో సైకిల్ సైకిల్ మోటార్ వివిధ వాహనాల పంపుచార్లైతే దాన్ని అతికించి గాలి నింపడానికి ఉపయోగించే మోనో ఫిక్స్ ఉపయోగించి మత్తులో తేలాడుతున్న సంఘటన కలకలం రేపింది ఖానాపూర్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో గల మరుగుదొడ్లలో మూత్రశాలల్లో బోనొ ఫిక్స్ పాకెట్లు లభించ దంతో అసలు విషయం బయటపడింది యువకులు గుట్టుచప్పుడు కాకుండా ఖానాపూర్ బస్టాండ్ లోని మరుగుదొడ్ల లోకి వచ్చి బోనొఫిక్స్ ను కర్చీఫ్ లో వేసుకొని మత్తు కొరకు దానిని పీల్చుతున్నారని తెలిసింది బోనొ ఫిక్స్ ను పీల్చడం వల్ల ఊపిరితిత్తులు ఇతరత్ సైడ్ ఎఫెక్ట్ వ్యాధులు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని సంబంధిత వైద్య నిపుణులు అంటున్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ బోనొ ఫిక్స్ పీలుస్తున్న వారిని గుర్తించి తగిన కౌన్సిలింగ్ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. బోనొ ఫిక్స్ అమ్మే దుకాణాలపై పోలీసు శాఖ నిఘా పెట్టాలని కోరుతున్నారు. బోనొ ఫిక్స్ కొనేవారి వివరాలు తీసుకున్న తర్వాతనే వాటిని అమ్మేటట్లు ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు యువత ఆరోగ్యం క్షీణించే పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని స్థానిక పోలీస్ ఎక్సైజ్ శాఖల చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

బోథ్, శాసనసభ్యులు అనిల్ జాదవ్

కేంద్ర ప్రభుత్వం మావోలను శాంతి చర్చలకు పిలవాలి

మావోయిస్టు మైలారపు అడెల్లుకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే

ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయకులను పొట్టనపెట్టుకోవడం సరికాదు

కామ్రేడ్ అడెల్లు కుటుంబానికి ప్రభుత్వం అదుకునేలా ఒత్తిడి



బోథ్, జూన్ 9 (ప్రజా జ్యోతి) బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన మావోయిస్టు మైలారపు అడెల్లు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. ఆయన అంతక్రియలు సోమవారం స్వగ్రామం పొచ్చరలో నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అంతఃక్రియల్లో పాల్గొని అడెల్లు మృతదేహానికి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంతఃక్రియలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అడెల్లు కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యే గా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి గార్లతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందానీ (మోఖుసిగూడ)లో నల్ల జెండాను ఎగురవేసి నిరసన తెలిపిన

# రాష్ట్ర అధ్యక్షులు కొట్నక విజయ్ కుమార్



**వాంకిడి, జూన్ 09 (ప్రజా జ్యోతి)** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందాని గ్రామపంచాయతీలోని మోఖుసిగూడ గ్రామంలో టైగర్ జోన్ రద్దు చేయాలని నిరసన కార్యక్రమంలో భాగంగా నల్ల జెండా ను ఎదురేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైగర్ కారిడార్ పేరిట జీవో నెంబర్ 49 ను వెంటనే రద్దు చేయాలని లేకుంటే ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు ఏజెన్సీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారుల వలన ఆదివాసులు చాలా ఇబ్బంది పడుతున్నారని అనుమతులు నెపంతో రోడ్లు బ్రిడ్జిలు లేక చాలా అవస్థలు పడుతున్నారని ఫారెస్ట్ అనుమతులు అనుకుంటూ ఏజెన్సీ ప్రాంత ప్రజలను ఇబ్బంది పట్టే ఈ జీవోలను వెంటనే రద్దు చేయకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు స్వతంత్రం రాకముందు భారతదేశాన్ని గోండు రాజులే పరిపాలించిన చరిత్ర ఇప్పుడు కూడా ఉందని అడవిని కాపాడింది ఆదివాసులేనే అని నీ భారత దేశంలో మూల వాసులు అని చరిత్రనే చెబుతుందని అన్నారు ఈ జీవో 49 తీసుకొని రాకముందు 349 గ్రామాల దగ్గర వెళ్లి అందరి సమతి అడిగినమని ఉందని చెబుతున్న అటవీశాఖ అధికారులు అది బూటకపు అబద్ధపు పత్రమని ఆదివాసి గ్రామాలను తరలించే కుట్రలు చేస్తున్నారని కాబట్టి వెంటనే టైగర్ కారిడార్ పేరిట 49 జీవోను రద్దు చేయకుంటే రాష్ట్రమంతటా తీవ్ర నిరసనకు దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు



## పాలవాగు బ్రిడ్జిపై కూలిన గోడను నిర్మించే దిశగా చర్యలు చేపట్టాలి

**రామకృష్ణాపూర్, జూన్ 9, (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పాలవాగు పై కూలిన గోడను సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు స్పందించి నిర్మించే దిశగా చర్యలు చేపట్టాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు నందిపాటి రాజు అన్నారు. సోమవారం ఆయన పాలవాగు వంతెన ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం వేలాది మంది కార్మికులు, విద్యార్థులు, యువకులు, ప్రజలు ఉదయం, రాత్రి వేళలో మార్గం గుండా ప్రయాణిస్తారని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి కూలిన గోడను నిర్మించాలని కోరారు.



## ఆపరేషన్ కగార్‌ని వెంటనే ఆపివేయాలి

**న్యూ డెమో క్రసీ రాష్ట్ర కార్యద ర్శి వర్గ సభ్యులు టి శ్రీనివాస్**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను, అడ విలో జీవిస్తున్న ఆదివాసుల ను, వారిని రక్షిస్తున్నమావోయి స్టులను ఎన్కౌంటర్ల పేరుతో పట్టుకొని కాల్చి చంపడాన్ని సి పిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించా రు. సోమవారం బోథ్ మండలం పొచ్చెరలో జరిగిన సిపిఐ మావోయిస్టు రాష్ట్ర కమిటీ స భ్యులు, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అడె ల్లు అలియాస్ భాస్కర్ అంతి మయాత్ర సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో కామ్రేడ్ అడెల్లు అమర్హుఆదేకు ఆశయాలను సాధిస్తాం, నూతన ప్రజా స్వామిక విప్లవం వర్ధిల్లాలి, ఆ పరేషన్ కగార్ ను నిలిపి వే యాలి అనే నినాదాలతో జరి గింది. ఈ సందర్భంగా టి శ్రీని వాస్ మాట్లాడుతూ కేంద్ర ప్ర భుత్వం దేశంలోని అటవీ సం పదను, వ్యవసాయ రంగాన్ని పరిశ్రమలను అప్పనంగా పె ట్టు బడిదారులకు అప్ప జెప్ప డానికి వీటికి, రక్షణగా నిలుస్తు న్న మావోయిస్టులను పట్టుకొ ని బూటకపు ఎన్కౌంటర్లను చేస్తున్నారని, పోరాట సంఘా లు, కమ్యూనిస్టు పార్టీలు పై తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగి స్తున్నదని, ప్రధానంగా వీటికి మద్దతుగా నిలుస్తున్న మేధా వులు, రైతు నాయకులు, రచ యితలను తప్పుడు కేసులు బనాయిస్తూ జైల్లో పెడుతూ అణచివేస్తుంది అని విమర్శిం చారు. కానీ అంతిమంగా ప్రజ లు తిరగబడి తమ హక్కులు, రాజ్యాంగం, దేశాన్ని కాపాడు కుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జె రాజు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు వెంక టనారాయణ, బ్రహ్మానందం, శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు దొండ ప్రభాకర్, రెడ్డి మల్ల ప్రకా శం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇచ్చోడలో రెవెన్యూ సదస్సు

**రైతులు సద్వినియోగం చేసుకో వాలి**

**ఇచ్చోడ తహశీల్దార్ సత్యనా రాయణ**

**ఇచ్చోడ రూరల్ జూన్ 9,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రై తు సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సదస్సులలో భాగంగా నేడు మంగళవారం పిచ్చోడ మండల కేంద్రంలో రై తు సదస్సు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ సత్యనారా యణ తెలిపారు. ఇచ్చోడ రెవె న్యూ గ్రామం లో ఉన్న భూము లకు సంబంధించిన సమావేశం ఇచ్చోడ రైతు వేదిక వద్ద ఉద యం 9.00 గంటలకు నిర్వ హించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొని అర్జీలు స్వీకరిస్తారని, రైతులు తమ భూములకు సంబంధించి ఏమైనా సమస్య లు ఉంటే అర్జీలు చేసుకోగలరని, ఈ అవకాశాన్ని ఇచ్చోడ రెవెన్యూ గ్రామ రైతులు సద్విని యో గించుకోవాలని కోరారు.



## 77 కిలోల గంజాయి దహనం

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** గత కొన్ని రోజులుగా ఆదిలా బాద్ జిల్లాలోని వివిధ ప్రాంతా లలో పట్టుబడిన గంజాయిని సోమవారం పోలీసులు దహ నం చేశారు. దాదాపు 77 కిలోల అన్యాయని పోలీసులు దహనం చేశారు. గంజాయి డి స్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయి దహనం జరిపారు. ఆదిలాబాద్ జిల్లా లో ఇటీవల కాలంలో నమోదై న 14 కేసు ల్లో పట్టుబడ్డ 77 కిలోల 781 గ్రాముల గంజాయిని పోలీసు లు దహణం చేసినట్లు తెలి పా రు. నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి శ్రీ మెడికేర్ సర్వీసెస్ సెం టర్ వద్ద ఈగంజాయి దహనం చేశారు. ఈ దహనం కార్యక్ర మంలో కమిటీ సభ్యులు డి సి ఆర్బి డీఎస్పి సిహెచ్ నాగేంద ర్, డిసిఆర్బి ఎస్ఐ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను పరిష్కరిం చాలి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజ లు సమర్పించిన అర్జీలను పరి శీలించి తక్షణమే పరిష్కరిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సం దర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదన పు కలెక్టర్ శ్యామలాదేవి వివి ధ మండలాల నుండి వచ్చిన అర్జిదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించి అర్జీలను సంబంధిత అధికారు లకు ఇస్తూ తక్షణమే పరిష్క రించాలని ఆదేశించారు. ఈ గ్రీ వెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికా రులు, తదితరులు పా ల్గొన్నారు.



## మోడీ క్యాంటీన్ న్యాయవాది నల్లుల సంగీత ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**బెల్లంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి)** మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ స్థానిక న్యాయవాది నల్లుల సంగీత పట్టణంలోని కాంటా చౌరస్తాలో అల్పాహారం పంపిణీ చేసారు... ఈ సందర్భంగా న్యాయవాది నల్లుల సంగీత మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మోడీ క్యాంటీన్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేయబడుతామన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,స్రవంతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఉపకరణాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**రామకృష్ణాపూర్, జూన్ 9, (ప్రజాజ్యోతి):** అర్హులైన దివ్యాంగులకు సదుపాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సదుపాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిళ్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం.సి.ఆర్. చెప్పల్యం జూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో https://tgobmms.cgg.gov.inలో ఈ నెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అధిక వర్షాల్లో రోడ్డు క్లియర్ చేసిన ఖానాపూర్ ఎస్ఐ రాహుల్ గైక్వాడ్



ఖానాపూర్ జూన్ 9 (ప్రజా జ్యోతి) సోమవారం సాయంత్రం అధిక వర్షాలతో లో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తర్లపాడు పాత ఎల్లాపూర్ గ్రామాల్లో నీఅటవీ నిర్మల్ మంచిరాల్ రహదారిలో చెట్లు కూలిపోవడంతో స్తంభించిపోయాయి దీంతో ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో రహదారుల్లో నేలకొరిగిన చెట్లను క్లియర్ చేసి ఇబ్బందులను తొలగించారు పోలీస్ సిబ్బందితోపాటు గ్రామ ప్రజల సహకారంతో వాహనాల రాకపోకులకు ఇబ్బందులు కలగకుండా చేశారు రాత్రి ఏడు గంటల నుంచి గాలి దుమా రాలతో కురిసిన వర్షాల వల్ల విద్యుత్ కరెంటు సైతం తొలగిపోగా 10 గంటల రాత్రి వరకు పోలీస్ శాఖ రహదారుల్ని కూలిన చెట్లను తొలగించి యధావిధిగా పూర్తి చేశారు ఈ వర్షాల్లో కరెంటు సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు



## ఏకరూప దుస్తులు పంపిణీ

నార్నూర్ జూన్ 09(ప్రజా జ్యోతి) మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏకరూప దుస్తులను మండల విద్య అధికారీ పవర్ అనిత కు ఐకెపి రమేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. మండలం లోని మహిళా టైలర్స్ ద్వారా బడి పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఏకరూప దుస్తులు కుట్టించడం జరుగుతుంది అని ఏపీఎం మైస రమేష్ తెలిపారు. మొత్తం నార్నూర్ మండలం 68 ప్రభుత్వ పాఠశాల్లో చదివే పిల్లలు బాలురు 1533, బాలికలు 1308, మొత్తం 2841స్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ ఏకరూప దుస్తులు పాఠశాలలు పునః ప్రారంభం వరకు మొత్తం పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నార్నూర్ మండల కేంద్రం లోని తెలుగు మీడియం పాఠశాల్లో బాలురు 132, బాలికలు 26, మొత్తం 158 విద్యార్థులకు యూనిఫామ్లు మండల విద్యాధికారి రాథోడ్ అనిత గారికి ఏపీఎం మైస రమేష్ అందజేశారు. అలాగే తడిహత్నూర్ స్కూల్ యందు బాలురు 79, బాలికలు 34,మొత్తం 113 మంది పిల్లలకు ఏకరూప దుస్తులు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీసీ లు కుంబ్లే సంతోష్ , కిషన్ , శ్రీరామ్ , జితేందర్ మరియు టైలర్ రాథోడ్ అనసూయ, గంగారాం నాయక్ పాల్గొన్నారు.

## అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

**ఇచ్చోడ రూరల్ జూన్ 9, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని కేశవ ప ట్నం గ్రామంలో అసలైన అర్హు లను విస్మరించి, అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించార ని, ఇచ్చోడ మండలం కేశవ ప ట్నం గ్రామస్తులు కలెక్టర్ తో మొరపెట్టుకున్నారు. సోమవా రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిసి ఒక విన తి పత్రం అందజేశారు. ఇంది రమ్మ ఇళ్లు కేటాయింపులో భా రీ ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని, డబ్బులు ఇచ్చిన వారికే ఇందిరమ్మ ఇళ్ల జాబితా లో పేరు నమోదు చేశారని గ్రా మస్తులు ఆరోపించారు. ప్రస్తు తం ప్రకటించిన జాబితాను రద్దు చేయాలని,వారు డిమాం డ్ చేశారు. మరోసారి సరైన స ర్వే చేపట్టి అర్హులైన వారికి ఇం దిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కు దాదాపు 120 మంది కేశవపట్నం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తు డు షాహి ద్ మాట్లాడుతూ తమ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తమ పేరు ఉన్న కూడా తమ ను కాదని ఇతరులకు, ఆర్థికం గా మంచి పొజిషన్ లో ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటా యించి తమ పేరును జాబితా నుండి తీసివేశారని ఆ వేదన వ్యక్తం చేశారు. రీసర్వే చేయిం చి అర్హులైన తమకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి తమ కుటుం బాలను ఆదుకోవాలని జిల్లా ఉన్న తాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి టిసి సభ్యుడు అల్తాఫ్, షేక్ మొహమ్మద్, షేక్ ఫరీద్, ఫిరో జ్ 120 కుటుంబాల గ్రామస్తు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇచ్చోడలో జోరుగా నకిలీ విత్తనాలు

**ప్రముఖ కంపెనీల ముసుగులో నకిలీ విత్తనాల విక్రయం**

**గిరిజన గ్రామాలే లక్ష్యంగా వ్యా పారం**

**అడుగడుగునా విత్తనాల దు కాణం**

**గిరిజన గ్రామాలకు పాకిన దందా**

**పట్టించుకోని పాలకులు, అధి కారులు**

**కోట్లకు పరగె త్తుతున్న వ్యాపా రులు**

**తీవ్రంగా నష్టపోతున్న రైతులు**

ఇచ్చోడ రూరల్ జూన్ 9 (ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లా ఏజెన్సీ మం డల కేంద్రంలో నకిలీ విత్తనాలు పెద్ద మొత్తంలో స్వైర విహారం చేస్తున్నా యి. అధికారుల నిర్ల క్ష్యం అసమర్థత వల్ల వ్యాపారు లు విచ్చల విడిగా నకిలీ విత్త నాలు విక్రయిస్తూ నిలువునా దండుకుంటున్నారు. ప్రతి సం వత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారం భంలోనే రైతులను నిండాముం చేందుకువ్యాపారులు సిద్ధమ య్యారు. రైతులను దగాచేస్తూ పెద్ద మొత్తంలో దోచు కుంటు న్నారు. గత కొంత కాలం నుం చి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతా లే లక్ష్యంగా నకిలీ విత్తనాల వ్యాపారం జోరుగా సాగు తోం ది. అనేక మంది వ్యాపారులు గుట్టు చప్పుడు కాకుండా పెద్ద మొత్తంలో గ్రామీణ ప్రాంతాల్లో డంపింగ్ లు ఏర్పాటు చేసుకొ ని సీజన్ ప్రారంభం కాగానే మెల్లి మెల్లిగా వెలికి తీస్తున్నా రు. వ్యాపారులు ఒక పథకం ప్రకారం ఈ నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారు. ముందుగానే ఈ విత్తనాలు ఎలా విక్రయిం చాలో నిర్ణయించుకుని, ఒక ప్లాన్ ప్రకారం ముందుకు పో తూ లక్షల రూపాయలు గడిస్తు న్నారు. ఏజెన్సీ మండల కేంద్ర మైన ఇచ్చోడ లో గతంలో కేవ లం రెండు మూడు దుకాణా లు మాత్రమే ఉండేవి. అవి ప్ర స్తుతం కేవలం 50 కి పైగా వెలి శాయి. ఇచ్చోడలో అడుగ డు గునా విత్తణ దుకాణం కనిపి స్తుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు విత్తడం లో బిజీగా ఉంటారు. అది గ్రహించి వ్యాపారులు ఇదే పనిలో పని గా రైతులకు నకిలీ విత్తనాల ను అంట గడుతున్నారు. అవ కాశం కోసం ఇంత కాలం వేచి చూసిన వ్యాపారులు వర్షాలు ప్రారంభం కాగానే నకిలీ విత్తనా ల ను రంగంలోకి దించారు. పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాల వ్యాపారం జరుపుతున్నారు. లక్షలాది రూపాయల సంపాద నే లక్ష్యంగా రైతులను నిలువు నా దోచుకుంటున్నారు. అనతి కాలంలోనే కోట్ల కు పడుగ లె త్తుతున్నారు. ముఖ్యంగా ఆది లాబాద్ జిల్లా ఏజెన్సీ మండ లంలో ఆదివాసి గిరిజనులు ఎ క్కువగా నివసించే ప్రాంతా ల లో ఈ నకిలీ విత్తనాల వ్యా పా రం విచ్చల విడిగా కొనసాగు తోంది. ఈ నకిలీ విత్తనాలను అమాయక పేద రైతులకు అం టగడుతున్నారు. ఉద్దెర రూ పంలో కొందరు వ్యాపారులు ఈ నకిలీ విత్తనాలను అంట గడుతుండగా మరికొందరు ఒరి జినల్ ముసుగులో అసిలీవి త్తనాలు అంటూ, అతి తక్కు వ ధరకు ఎక్కువ దిగుబడి ని ఇచ్చే విత్తనాలు అంటూ, రైతు లను భుకాయించి నకిలీ విత్త నాలను అంట గడుతున్నారు. అనేక మారు మూల గిరిజన గ్రామీణ ప్రాంతలలో ఈ నకిలీ విత్తనాల వ్యాపారం బహిరం గంగా జరుగుతుంది. మండ లంలోని పొన్న, తలమద్రి, న ర్సాపూర్, సిరిచెల్మ , గేర్జం, జా మిడి, ముక్రా తదితర గ్రామా లలో కూడా విత్తనాలు తెరిచి వ్యాపారము చేస్తున్నారు. కొం దరు ఇళు ్లనే దుకాణం గా మా ర్చుకొని వ్యాపారం చేస్తున్నా రు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కా వడం వల్ల అనేక మంది రైతు లు ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటూ ఉన్నారు. దీనిని ఆ సరాగా చేసుకుని వ్యాపారస్తు లు వారికి నకిలీ విత్తనాలను అంట గడుతున్నారు. అతి త క్కువ ధరకు అంటూ, పంట దిగుబడి వచ్చిన తర్వాత డ బ్బులు ఇవ్వండి అంటూ, కిస్తు ల రూపంలో, వాయిదా పద్దతి లో, ఎలాంటి వడ్డీ లేకుండా ఇ వ్వాలని అంటూ ఇలా అనేక రకాలుగా రైతులను మభ్య పె ట్టి నకిలీ విత్తనాలను అంట గ డుతున్నారు. విచ్చల విడిగా సాగుతున్న ఈ నకిలీ విత్తనాల వ్యాపారం ను అధికారులు, పో లీసులు పట్టించుకున్న దాఖ లాలు అంతగా కనిపించడం లే దు. ఇటీవల ఇచ్చోడ మండ లం లో నకిలీ విత్తనాలు పోలీ సుల తనిఖీల్లో బయట పడిన విషయం విదితమే. ఫిర్యాదు లు చేస్తే వెళ్తామని అధికారు లు, పోలీసులు, దాట వేస్తు న్నారు. తప్ప ప్రత్యేక నిఘా ఏ ర్పాటు చేసి ఈ నకిలీ విత్త నా ల గుట్టు రట్టు చేయలేక పోతు న్నారు. ఈ నకిలీ విత్తనాల వ్యాపారంపై అధికార యం త్రాంగం, పోలీసులు పట్టించు కోలేకపోవడం పట్ల పలు అను మానాలు వ్యక్త మవుతున్నా యి. మొదట నాకు నీ విత్తనాలు విక్రయించ వద్దంటూ జోరుగా ప్రచారం చే సి వ్యాపారం ప్రారంభం కాగానే మౌనంగా ఉండడం పట్ల అను మానాలు వ్యక్తం అవుతున్నా యి. ముందుగానే వ్యాపారస్తు లు, పోలీసులు అధికారులతో మీలాకత్ అయ్యారనే ఆరో ప ణలు గుప్పు మంటున్నాయి. నకిలీ విత్తనాలను చాక చక్యం గా వ్యవహరిస్తూ వ్యాపారస్తు లు విక్రయిస్తున్నట్లు తెలుస్తోం ది. మేలు రకమైన విత్తనాల కంపెనీల ముసుగులో ఈ నకి లీ విత్తనాలను విక్రయి స్తున్న ట్లు తెలుస్తోంది. మేలు రకమై న విత్తనాల ప్యాకెట్లలో ఈ నకి లీ విత్తనాలు నింపి రైతులకు మేలు రకం విత్తనాలంటూ అం టగడుతున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లో ఆదివాసి గిరిజ నులు అనేక మంది షావుకారు ల, విత్తన దుకాణ దారులు పై ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని అమాయక గిరిజను లకు ఈ నకిలీ విత్తనాలను అం ట గడుతున్నారు. ఈ మధ్యకా లంలో రా ష్ట్ర ప్రభుత్వం అటవీ హక్కు పత్రాలు ఇవ్వడం వల్ల అదిలాబాద్ జిల్లాలో సాగు వి స్తీర్ణం ఘన నీయంగాపెరిగింది. అటవీ హక్కుపత్రాలను అధి కంగా ఇచ్చోడ మండలంలో రైతుల పొందారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో పత్తి, సో యా, జొన్న, మొక్కజొన్న,వరి, కంది, పెసరి, మినుము, తదిత ర పంటల సాగుకు అధిక ప్రా ధాన్యతను ఇస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం వల్ల రైతులు విత్తనాలు విత్తేందుకు సిద్ద మవుతున్నారు. రైతుల ఆ త్రుతను ఆసరాగా చేసుకుని వ్యాపారస్తులు గ్రామీణ ప్రాం తాలలో పాగా వేసి బ్రోకర్లను, ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఈ నకిలీ విత్తనాల వ్యాపారం విచ్చల విడిగా కొనసాగిస్తున్నా రు. ఈ నకిలీ విత్తనాలతో వ్యా పారులు లక్షలాది రూపాయలు వెన కేసుకుంటున్నారు. రైతు లను మాత్రం నిండు గా ముం చుతున్నారు. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరగడం వల్ల వ్యాపా రులు కూడా విచ్చలవిడిగా పెరిగి పోయారు. ప్రతి గ్రామం లో విత్తన వ్యాపారులు వెలిశా రు. మండల కేంద్రాలలో అడు గడుగునా, రెట్టింపు షాపులను తెరిచి విత్తనాల వ్యాపారం సా గిస్తున్నా రు. తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించే లక్ష్యంతో వ్యాపారులు విచ్చలవిడిగా దండుకుంటున్నారు. ఈ విత్త నాలు విక్రయం కేవలం ఈ రెండు మూడు నెలలు మాత్ర మే సాగుతుంది. ఈ తక్కువ వ్యవధిలోనే సంవత్సర ఖర్చు లు రైతుల నుంచి తీయాలనే పట్టుదలతో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాక ముందు అధికా రులు, పోలీసులు హడలెత్తిస్తు న్నారు. నకిలీ విత్తనాలు విక్ర యించవ ద్దంటూ పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటాలు మ్రోగించా రు. కానీ ఖరీఫ్ సీజన్ ప్రారం భం కావడంతో వ్యాపారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నా పట్టించుకు న్న దాఖలాలు కనిపించడం లేదు. అధికారులు పోలీసులు పత్తా లేకుండా పోయారు. ఒ క్క దుకాణమును కూడా తని ఖీ చేసిన దాఖలాలు లేవు. అం టే మొదట్లో హడావుడి చేసిన అధికారులు ఖరీఫ్ సీజన్ ప్రా రంభం కావడంతో ఏమాత్రం ప ట్టించు కోక పోవడం తో పలు అనుమానాలు వ్యక్త మవుతు న్నాయి. ఇకనైనా విచ్చల విడి గా సాగుతున్న ఈ నకిలీ విత్త నాల వ్యాపారం పై ప్రత్యేక ని ఘా పెట్టి, కఠిన చర్యలు తీసు కోవాలని రైతులు కోరుతున్నా రు.

# గోవధశాలను తరలించాలి

**సాయి నగర్,శ్రీరామ్ నగర్ వాసులమొర.. జిల్లా కలెక్టర్ ఎస్పీలకు ఫిర్యాదు**

**ఖానాపూర్ జూన్ 9( ప్రజాజ్యోతి)** ఖానాపూర్ పట్టణంలో జనావాసాల మధ్య ఉన్న గోవాదశాలను తరలించాలని సాయి నగర్, శ్రీరామ్ నగర్ కాలనీల వాసులు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజావాణిలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల కు సోమవారం ఫిర్యాదు చేశారు గత అనేకసార్లు స్థానిక రెవెన్యూ,పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు రానున్న వర్షాకాలంలో గోవ దశాల వల్ల మరింత దుర్గంధం ఏర్పడి ప్రజా ఆరోగ్యలకు భంగం కలుగుతుందని వెంటనే దీన్ని తరలించి ఊరవుతల ఏర్పాటు చేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో జి రవి గోపి వినోద్ నాగరాజు శ్రవణ్ మురళి రాజేందర్ వినోద్ శివాని రంజిత్ రాము తదితరులు పాల్గొన్నారు





# ఇద్దరు మహిళా ఎస్ఐలకు సీఐలుగా పదోన్నతి

**పదోన్నతితో బాధ్యతలు మ రింత అధికమవుతాయి**

**భుజాలపై స్టార్ చిహ్నాన్ని అ లంకరించి అభినందనలు**

**1991 బ్యాచ్ కు చెందిన ఇద్ద రు మహిళ ఎస్ఐ లకు, సీఐ లుగా పదోన్నతి**

**సీఐ లుగా పదోన్నతి పొందిన ఉమెన్ ఎస్సైలు బి అంజమ్మ, డి పద్మ**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి) పదోన్నతితో బాధ్యతలు మరిం త అధిక మవుతాయని, కేటా యించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లా పోలీసు కీర్తి ప్ర తిష్టలను పెంపొందించాలని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యా లయం లో ఎస్సై నుండి సీఐగా పదోన్నతి పొందిన ఇద్దరు మ హిళ అధికారులు జె అంజమ్మ, డి పద్మ లకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మహిళా భుజాలపై పదోన్నతి చిహ్నం స్టార్ ను అ లంకరించి అభినందనలు తెలి పారు. మహిళా అధికారులు 1991 కానిస్టేబుల్ బ్యాచ్ కు సంబంధించిన అధికారులు అంచెలంచెలుగా 2006లో హె డ్ కానిస్టేబుల్ గా 2011 ఏఎస్ ఐ గా 2013లో ఎస్సైగా పదో న్నతి పొంది ప్రస్తుతం 2025లో సిఐగా పదోన్నతి పొందారు. అధికారులకు ఇద్దరికీ పోలీసు సేవలో ఉత్తమ ప్రతిభ కనబరి చిన నందుకు గాను ప్రభుత్వం గుర్తించి సేవా పథకాలు అంద జేసి గౌరవించింది. ఇరువురు అధికారులకు జిల్లా ఎస్పీ ప్రత్యే క అభినందనలు తెలియజేశా రు. మహిళలుగా ఉండి పోలీ సు వ్యవస్థలో కానిస్టేబుల్ నుం డి సిఐ స్థాయి వరకు ఎదగడం గొప్ప విషయమని, సర్వీసులో ఎలాంటి రిమార్కులు లేకుండా ఉన్నత స్థానాలకు ఎదగడం ఆ నందకరమైన విషయం అని, ఇలాగే సర్వీసులో ఉత్తమ ప్రతి భ కనబరుస్తూ మరింత ఉన్న త స్థానాలకు ఎదగాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, సిబ్బంది జై స్వాల్ కవిత, వామన్ తదిత రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గోపినాథ్ మృతి పార్టీకి తీరని లోటు

**బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామ న్న**



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి) జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షులు మాగంటి గోపీ నాథ్ అకాల మృతి పట్ల మాజీ మంత్రి జోగు రామన్న తీవ్ర సం తాపం వ్యక్తం చేశారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గా జూ బ్లీహిల్స్ నియోజక వర్గానికి, ప్రజలకు విశేష సేవ లందించా రని, ఆయన అకాల మృతి బీ ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు. గోపినాథ్ కు టుంబ సభ్యులు, బంధుమిత్రు లకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తు న్ని ప్రార్థించారు.

# పోలీస్ స్టేషన్‌లో కేసుల నమోదు సక్రమంగా జరగాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**బాధితుల సమస్యల పట్ల బా ధ్యతాయుతంగా వ్యవహరించాలి**

**జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే**

**జిల్లా నలు మూలల నుండి 40 మంది ఫిర్యాదులు**

**సమస్యలు విన్న జిల్లా ఎస్పీ**

**విన్న వెంటనే పరిష్కారానికి అధికారితో ఫోన్ ద్వారా సూచన లు**



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి) పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దు దారుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సమస్య పరిష్కా రానికి సత్వరమే తగు కార్యాచ రణను అవలంబించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా ప్రజల ఫిర్యాదులను స్వీకరించడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి దా దాపు 40 మంది ఫిర్యాదు దా రులు సమస్యలను జిల్లా ఎస్పీ కి నేరుగా నివేదించారు. సమ స్యలను విన్న జిల్లా ఎస్పీ వెం టనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశాలు ఇచ్చా రు. దాదాపు 40 మంది ఫిర్యా దుదారులలో భూ సమస్యలు తో, అక్రమంగా భూములను ఆక్రమించారనే సమస్యలతో జిల్లా ఎస్పీని సంప్రదించిన వా రిలో ఉన్నారు. మిగిలినవి కు టుంబ కలహాల సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, వివి ధ కేసులలో పురోగతిపై సమ స్యలు, ఎలాంటి సమస్యలు ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగా న్ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అసాంఘిక కార్యక లాపాలపై నేరుగా జిల్లా ఎస్పీకి సమాచారం అందించాలంటే 8712659973 నెంబర్ కి వా ట్సాప్ ద్వారా సంప్రదించవచ్చ ని తెలిపారు. సమాచారం అం దించిన వారి వివరాలు గోప్యం గా ఉంచ బడతాయని తెలిపా రు. నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ప్రజలు పూర్తిగా సమస్యలపై ఆశ్రయించవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలు వివిధ రకాల సమస్యలతో నిత్యం స తమతమవుతూ ఉంటారని వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పోలీస్ యం త్రాంగానికి ప్రత్యేకంగా ఆదేశా లను జారీ చేశారు. ఈ కార్యక్ర మంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలన ఓ స్వర్ణ యుగం

**బీజేపీ జిల్లా నాయకులు జక్కుల సత్తయ్య యాదవ్**



ఖానాపూర్ జూన్ 9( ప్రజా జ్యోతి) ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వ 11 ఏళ్ల పాల ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకిత భావాలకు ఒక 'స్వర్ణయుగం' అని బీజేపీ జిల్లా నాయకులు జక్కుల సత్తయ్య అన్నారు సోమవారం ఖానాపూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోదీ 11 ఏళ్ల స్వపరిపాలన,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ మాట్లాడుతు ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పాలనలో భారత్ అభివృద్ధి, స్వావలంబన వైపు వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు. దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబర్-1గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. "నాయకత్వం స్పష్టంగా ఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు- సేవ, భద్రత, సుపరిపాలనలో కొత్త రికార్డులు సృష్టించబడతాని మోదీ ప్రభుత్వం నిరూపించిందని జక్కుల సత్తన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మహిళా మోర్చా నాయకురాలు బొప్పరపు సత్యవతి, జిల్లా నాయకులు నాయిని సంతోష్,మదిరే శ్రీనివాస్, సీనియర్ నాయకులు పడిగేల అశోక్ , అనిల్,కోమటి రాజేశ్వర్, పట్టణ కార్యవర్గ సభ్యులు జెట్టి సురేందర్,మదసు మురళీ, అసం సాయి, దానిపెల్లి సుధాకర్,సందుపట్ల శ్రావణ్ కత్తుల శ్రీకాంత్ , దుర్గి అజయ్, పంబల ప్రశాంత్, బొండిగల్ల సుమంత్, అన్నపెన్న రాజశేఖర్, గోదాపురం సుధాకర్ ముద్దం రాము, పరమేశ్వర్గౌడ్ ఎడ్ల రాజేశ్వర్,నరవేణి సాయి, మెకానిక్ నవీన్, కుమార్,జంగాల రాజేందర్,చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్ళాలి

**పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో పని చేయాలి**

**బిఆర్ఎస్ 10 ఏళ్ళ పాటు చేసిన అభివృద్ధి ఏంటి ?**

**ఖానాపూర్ శాసనసభ్యులు**

**వెడ్మ బొజ్జు పటేల్, టీపీసీసీ పరిశీలకులు రాం భూపాల్, అవేశ్**



ఖానాపూర్ జూన్ 9( ప్రజా జ్యోతి ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, టీపీసీసీ పరిశీలకులు రాం భూపాల్, అవేశ్ లు అన్నారు.జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్ లో జరిగిన సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ 10ఏళ్ళు అధికారంలో ఉండి గ్రామాల్లో ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలన్నారు.నాడు కడెం ప్రాజెక్టుకు గ్రీసుకు డబ్బులు ఇవ్వలేదని, తూతూ మంత్రంగా పనులను చేసి కడెం ప్రాజెక్టును డేంజర్లో తీసుకెల్లారని, ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన కొన్ని రోజులోనే 9 కోట్ల 46 లక్షలు మంజూరు చేసి, ప్రాజెక్టు ను కాపాడిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని అన్నారు.కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధలో తోడుగా.....
## కంది శ్రీనివాస రెడ్డి పరామర్శలు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** బాధలో దుఖం లో ఉన్న కు టుంబాలకు ధైర్యం చెబుతూ అండగా నిలబడుతున్నారు ఆ దిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెం బ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి. ఆప్తులను, కుటుంబ సభ్యుల ను కోల్పోయి పుట్టెడు దుఖం లో ఉన్న కుటుంబాలకు , అనా రోగ్యంతో బాధపడుతున్న వారి చెంతకు వెళ్లి పరామర్శించి నే నున్నానంటూ కొండంత భరో సా కల్పిస్తున్నారు. బేల మండ లంలోని సిర్సన్న గ్రామంలో ఇ టీవల అనారోగ్యంతో మృతి చెందిన కన్ పెల్లి చిన్న వెంకన్న, జైనథ్ మండల కేంద్రంలో ఇటీ వల అనారోగ్యం తో మృతి చెం దిన గడ్డం త్రివేణి, సింగిడి పా చ్చక్క, తలమడుగు మండలం లోని పల్లి (కె) లో ఇటీవల అ నారోగ్యం తో మృతి చెందిన చింతల పల్లి ఇందు బాయి, ఆదిలాబాద్ పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ కు చెందిన ఛాంబర్ అఫ్ కామర్స్ ఆదిలాబాద్ అ ధ్యక్షుడు దినేష్ మటోలియా మాతృమూర్తి ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందడంతో వారివారి నివాసలకు వెళ్లి సంతాపం ప్రకటించారు. కు టుంబ సభ్యులను పరామ ర్శించారు. ఆయన వెంట కాం గ్రెస్ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి , దాసరి ఆశన్న, ఎం.ఏ ష కీల్, ఎల్మరాంరెడ్డి, సాయబ్ రా వు బేల ,జైనథ్ , మండల నా యకులు, కార్యకర్తలు తది త రులు పాల్గొన్నారు.



## పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం
# ప్రభుత్వం కృషి

### అదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి
### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభు త్వం పని చేస్తుందని ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నా రు. పేదల వైద్య ఖర్చుల నిమి త్తం ముఖ్యమంత్రి సహాయ ని ధినుండి వచ్చిన చెక్కులను ఆ యన లబ్దిదారులకు అందించా రు. మొత్తం 1 లక్ష 37 వేల 5 వందల విలువ గల 3 చెక్కుల ను నేరుగా లబ్ది దారులకు అం దించారు. ఆదిలాబాద్ పట్ట ణంలోని భూక్తాపూర్ కాలనీకి చెందిన సునీత జాడె కి 60 వే లు చెక్కు, సుందరయ్య నగర్ కి చెందిన కేశవ్ కి 17,500 చె క్కు, మావల మండల కేంద్రం లోని ఉడుగు ప్రమోద్ కుమార్ కి 60 వేల చెక్కును వారి నివా సాలకు వెళ్లి అందించారు. సీ ఎం ఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశా మని ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించుకున్న వా రికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయ కులు బండారి సతీష్ , లోక ప్ర వీణ్ రెడ్డి , దాసరి ఆశన్న, ఎం. ఏ షకీల్, రఫీక్, ఎల్మ రాంరెడ్డి, సాయబ్ రావు, దొగ్గలి రాజే శ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హులకు మొండి చేయి

### అనర్హులకు పెద్ద పీఠ
### ఇళ్ల మంజూరులో అక్రమాలు

**కడెం, జూన్ 8 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో అర్హులకు అన్యాయం జరుగు తుంది. అర్హులైన పేదలకు ఇ ళ్లు మంజూరు కాకపోవడంతో పేదలు నిరాశ చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే కడెం మండ లం లింగాపూర్ గ్రామనికి చెం దిన బొంగు చిన్న వెంకన్న ఇళ్లు భారీ వర్షాల కారణంగా పూర్తి గా కూలిపోయింది. ఇతను ని రు పేద కుటుంబానికి చెందిన వ్యక్తి, రెక్కడితేగాని డొక్కాడని పరిస్థితి. ఇక్కడ ఉపాధి దొరక కపోవడంతో, గల్ఫ్ దేశమైన దుబాయ్ వెళ్లి వలస జీవిగా బతుకుతున్నాడు. ఆయన భా ర్య ఉమా, వాళ్ళ అమ్మా నాన్న ల ఇళ్లు కూలిపోవడంతో చేసే ది ఏమి లేక అదే గ్రామంలో ఇ త రుల ఇంటిలో అద్దెకు ఉం టున్నారు . ఆ సమయంలో ఉన్న అప్పటి తహసీల్దార్, ప్ర ముఖ రాజకీయ నాయకులు, అప్పటి గ్రామ సర్పంచ్ , గ్రామ పెద్దలు ఇళ్లు కూలిపోయిన ప్ర దేశానికి చేరుకుని వారి కుటుం బ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం తరపున తప్పక ఆదుకుంటాం , ప్రభుత్వం నుం డి ఇళ్లు ఇప్పిస్తాం అని హామీ ఇచ్చారు. అదే ఆశతో వేచి చూస్తున్న కుటుంబ సభ్యులు ఇటీవల పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్న కాంగ్రెస్ ప్ర భుత్వంపై ఆశతో బొంగు వెంక న్న, భార్య బొంగు ఉమ ఇంది రమ్మ ఇళ్లుకు దరఖాస్తు చేసు కుంది. వారి పేరు ఆన్లైన్ లో కని పిస్తున్నా, గ్రామంలో నీ ఇం దిరమ్మ కమిటీ వారికి, కాంగ్రెస్ నాయకులకు, పంచాయతీ అ ధికారులకు ఇవేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటా యిం చలేదు. ప్రజా ప్రభుత్వంలో ని రుపేదలైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి అని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జి ల్లా కలెక్టర్ అంటున్న కూడా, ఆచరణలో మాత్రం ఎక్కడ క నిపించడం లేదు. గ్రామ స్థా యిలో ఆది కనపడటం లేదని అర్హులైన వారు వాపోతున్నా రు. ఇకనైనా అధికారులు, ఎ మ్మెల్యే స్పందించి అర్హులైన త మకు ఇందిరమ్మ ఇళ్లు కేటా యించాలి అని బొంగు ఉమ ప్ర భుత్వాన్ని, అధికారులకు విజ్ఞ ప్తి చేశారు.

**ఆశలు వదులుకుంటున్న నిరుపేదలు**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంది రమ్మ ఇళ్లు వస్తాయని ఆశపడ్డ నిరుపేదలకు



పరిస్థితులు చూ సి నిరాశ చెందుతున్నారు. సొం తింటి కలను సాకారం చేసు కుందామంటే కాంగ్రెస్ ప్రభు త్వం లో సాధ్యమయ్యేలా లేద ని పేదలు నిట్టూరు-స్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో పైసలు లేనిదే పనులు కావడం లేదంటున్నారు. తొలుత నే డ బ్బులు గుంజుతున్న నాయకు లు ఇళ్లు పూర్తి అయ్యేసరికి ఎన్ని డబ్బులు గుంజుతారో నని పేదలు జంకుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విషయంలో ప్రభుత్వ అధి కారులు గ్రామ స్థాయిలో విఫ లం అవడమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పుకుంటున్నారు పలువురు.

# గిరిజన సమస్యలు పరిష్కరించాలి

### ఉట్నూర్ లో ప్రజావాణి కి 217 దరఖాస్తులు
### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజె క్ట్ అధికారి ఖుష్బు గుప్తా అధి కారులను ఆదేశించారు. సోమ వారం ఉట్నూర్ ఐటీడీఏ కా ర్యాలయ ఛాంబర్ లో నిర్వ హించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజ ల సమస్యల అర్జీలను స్వీక రించారు. జైనూర్ మండలం జంగావ్ గ్రామానికి చెందిన తొడసం దానరాజ్ తనకు ఆర్థి క సహాయం కొరకు, లింగాపూ ర్ మండలం పిక్లతండా గ్రామా నికి చెందిన శశికాంత్ తనకు లాప్ ట్యాప్ ఇప్పించాలని, నా ర్నూర్ మండలం తడిహత్నూ ర్ గ్రామానికి చెందిన విద్యారా ణి తనకు బోర్ వెల్ మంజూరు కొరకు,దాస్తురాబాద్ మండలం బుక్తపూర్ గ్రామానికి చెందిన అనసూయ ఏఎన్ఎం ఉద్యో గం ఇప్పించాలని కోరారు . పిం ఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథ కాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధిం చిన సమస్యలు పరిష్కరించా లని ప్రజలు దరఖాస్తులు సమ ర్పించారు. సమస్యల పరిష్కా రానికి వెంటనే చర్యలు తీసు కోవాలని పివో సంబంధిత శా ఖల అధికారులను ఆదేశించా రు. ప్రజావానిలో217దరఖాస్తు లు వచ్చాయని



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ (పీవీ టిజీ) మెస్రం మనోహర్, పి ఏ చ్ ఓ సందీప్ కుమార్, ఏ డి ఎం %ఃడ%ఏచ్ ఓ కుడిమేత మనో హర్, ఏఓ దామోదర స్వామి మనోహర్ , మేనేజర్ శ్యామల, డిపిఓ ప్రవీణ్, జేడీఎం నాగ భూషణం,అధికారులు, సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

### జూన్ 12 నుంచి వారం రోజు లు స్పెషల్ డ్రైవ్
### అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** ఈనెల 12న బాల కార్మిక వ్య తిరేక దినోత్సవం నిర్వహిస్తు న్నట్లు అదనపు కలెక్టర్ శ్యామ ల దేవి తెలిపారు. ఈ సంద ర్భంగా జూన్ 12 నుండి వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ ని ర్వహిస్తున్నట్లు చెప్పారు.బాల కౌమార కార్మికుల రక్షణ పున రావాసం పై జిల్లా మహిళలు, పిల్లలు, వికలాంగులు %ఃడ% సీని యర్ సిటిజన్స్ విభాగం , జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆధ్వ ర్యంలో ప్రపంచ బాలకార్మికులు వ్యతిరేక దినోత్సవం ఈ నెల 12 న నిర్వహించుకోవడం జ రుగుతుందని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో నిర్వహించిన సమావే శం లో ఆమె మాట్లాడుతూ ప్రపంచ బాల కార్మికుల వ్యతిరే క దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 12న జరుపుకుంటారని, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ ఎల్ ఓ) ఈ దినోత్సవాన్ని బాల కార్మికుల సమస్యపై అవగాహ న కల్పిస్తూ, దాని నిర్మూలనకు కృషి చేయడానికి ప్రారంభించిం దన్నారు. ఈ దినోత్సవం బాల కార్మికులను నిర్మూలించడాని కి, పిల్లలను దోపిడీ నుండి ర క్షించడానికి, సమిష్టి చర్య యొ క్క ఆవశ్యకతను నొక్కిచెప్పడా నికి ఈ బాల కార్మికుల వ్యతిరే క దినోత్సవం యొక్క లక్ష్యాలు అని అన్నారు.బాల కార్మికుల సమస్యపై అవగాహన కల్పించ డం, బాల కార్మికుల నిర్మూలన కు కృషి చేయడం, పిల్లలను దోపిడీ నుండి రక్షించడం, బాల ల హక్కులను కాపాడటం, జి ల్లాలో బాల కార్మికులను గుర్తిం చి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. బాల




కార్మికుల సమ స్యపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా సమాజంలో మార్పు తీ సుకు రావడానికి సహాయ ప డుతుందని, బాలల హక్కుల ను కాపాడటానికి, వారి భవి ష్యత్తును నిర్మించడానికి అవస రమైన చర్యలు తీసుకోవడాని కి, ఈ వారం రోజుల పాటు స్పె షల్ డ్రైవ్ నిర్వహించడం జరు గుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో డి డబ్లు ఓ మిల్కా, సంబంధిత అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

## సెర్ఫ్ ఉద్యోగుల బదిలీలు, కౌన్సిలింగ్

# సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి

### మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** సెర్ఫ్ ఉద్యోగాల బదిలీలు, కౌన్సిలింగ్ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలం గాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. మహిళ శిశు సంక్షేమశాఖ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావ్ సోమవారం పలు ఎజెం డా అంశాల పై వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. విద్య (బడిబాట, పాఠశాల ప్రారం భం, యూనిఫాంలు, పాఠ్య పు స్తకాలు మొదలైనవి..)ఇందిరా మహిళా శక్తి కార్యక లాపాలు, ప్రత్యేకించి: (1. సౌర విద్యుత్ ప్లాంట్ల గ్రౌండింగ్ (2%వీఎ) అన్ని జిల్లాల్లో పెట్రోల్ పంపులు అర్హత ఉన్న మహిళలందరినీ ఎస్ ఎచ్ జి లోకి తీసుకురా వడం ద్వారా వారి సంఖ్య 1 కోటికి చేరుకోవడం. కౌ మా రదశ, పిడబ్ల్యుడి వృద్ధుల ఎస్ ఎచ్ జి ల ఏర్పాటు,ఇందిరా మహిళా శక్తి భవనాలను పూర్తి చేయడం,అన్ని సెర్ఫ్ ఉద్యోగుల 100% బదిలీలు జరుగు తున్నాయి , కౌన్సెలింగ్ , చేయ డం సజావుగా జరిగేలా చూసు కోవాలి అన్నారు. ఎస్ ఎచ్ జి సమాఖ్య యొక్క అన్ని స్థాయి




లకు కొత్తగా ఎంపికైన నాయకు లకు జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వబడుతుంది. సదరం, యుడిఐడి కింద వైకల్య మూ ల్యాంకనం యొక్క సరైన అమ లును




నిర్ధారించడం. )పలు అంశాల పై నిర్వహించిన వీడి యో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుం డి అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతుల వద్ద ట్రాక్టర్లను లీజుకు తీసుకొని అమ్ముతున్న వ్యక్తులపై కఠిన చర్యలు

**ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్**

**ఇదివరకే ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**తెలియని వ్యక్తులకు ట్రాక్టర్లను లీజుకు, రెంటుకు ఇవ్వక పోవ డం శ్రేయస్కరం**

**అమాయక రైతులను మోసం చేసే వారిని**

**జిల్లా పోలీస్ యంత్రాంగం విడిచిపెట్టదు**

**చట్టపరమైన చర్యలు తీసుకొ ని ఉక్కు పాదంతో అనుచివే స్తామని హెచ్చరిక**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** రైతులకు రైతుబంధు సహాయంతో ట్రాక్టర్లను అందజేయ డం జరిగింది. ఈ సందర్భంలో అమాయక రైతుల కు మాయ మాటలు చెప్పి మోసగించి ఇ చ్చిన ట్రాక్టర్లను లీజుకు రెంటు కు తీసుకొని వాటిని ఇంకొక వ్యక్తులకు అమ్ముతూ మోసం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్య లు తీసుకుంటామని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ హెచ్చరించారు. ఈ సందర్భం గా ఉట్నూరు ఏఎస్పీ మాట్లాడుతూ ఇదివరకే ఇంద్రవెల్లి పో లీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబ ర్ 54/25 తో కేసు నమోదు చేసి విచారణ జరుగుతుందని, ఇలాంటి నేరాలు జిల్లాలో మరి న్ని జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు భాగంగా ప్ర జలందరూ అప్రమత్తంగా ఉం డాలని తెలియని వ్యక్తులకు ట్రాక్టర్లను లీజుకు రెంటుకు ఇ చ్చి మోసపోకుండా ఉండాలని తెలియజేశారు. అమాయక రై తుల వద్ద ట్రాక్టర్లు తీసుకొని మోసం చేస్తున్న మోసగాళ్లపట్ల జిల్లా పోలీసు యంత్రాంగం కఠి నంగా వ్యవహరిస్తూ చట్టపర మైన చర్యలు తీసుకుంటుంద ని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో నూ మోసగాళ్లను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. మోస గాళ్లపట్ల జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ ఆదేశాల మేర కు కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని కేసులు నమో దు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తా మంటూ

# మోసం చేసిన పోతిపల్లి ప్రశాంత్

**నిందితుడి వల్ల బాధింపబడ్డ ప్రజలు నిర్భయంగా ఆదిలాబా ద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలి**

**నిందితుడిపై ఆదిలాబాద్ ఒక టవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు, విచారణ పూర్తి, చార్జి షీటు దాఖలు**

**బాధితుడి వద్ద లక్ష రూపాయ లు వసూలు చేసిన నిందితు డు ప్రశాంత్**

**వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్**




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి)** ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకుని మోసం చే సిన వ్యక్తి పోతిపల్లి శ్రీనివాస్ ని అరెస్టు చేసి రిమాండ్ తరలిం చినట్లు అదిలాబాద్ ఒకటవ పట్టణ సిఐటి సునీల్ కుమార్ తెలిపారు.ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, డి ఆర్డిఓ లో ఉద్యోగం ఇప్పిస్తా మంటూ జైనథ్ కు చెందిన నిం దితుడు పోతిపల్లి ప్రశాంత్ %o/శీ% రమేష్, శ్రీరామ్ కాలనీ ఆది లాబాద్. బాధితుడు పులిమా మిడి కృష్ణచారి వద్ద రెండు లక్ష లు రూపాయలు బేరానికి కు దుర్చుకొని లక్ష రూపాయలు వసూలు చేసి మోసం చేశాడని ఇచ్చిన ఫిర్యాదుతో, గత ఫిబ్ర వరిలో నింది తునిపై కేసు న మోదు చేసి విచారణ చేపట్టి కోర్టులో చార్జీ షీటు దాఖలు చేసినట్టు ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ తెలిపారు. ఈ సం ఘటనలో నిందితుడి వద్ద మో సపోయిన ప్రజలు ఇంకా ఎవ రైనా ఉన్న యెడల ఆదిలాబా ద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేష న్ కానీ జిల్లా పోలీసుయంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపా రు. ఇతనిపై క్రైమ్ నెంబర్ 58/25 తో అండర్ సెక్ష న్ 318 (4) బి ఎన్ ఎస్ తో కే సు న మోదు చేసి విచారణ చే పట్ట డం జరిగిందని, విచారణ పూ ర్తయి చార్జిషీట్ దాఖలు చే య డం జరిగిందని తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగ నిర్భయం గా సంప్రదించవచ్చని ప్రజలకు ఎల్లవేళలా పోలీసులు అందు బాటులో ఉంటూ సహాయ స హకారాలు అందిస్తూ తగు స మస్యల పరిష్కారాలు అంది స్తుందని తెలిపారు. నిం దితు డు ఇదివరకే మరిన్ని కేసులు నమోదు అయి ఉంటాయ ని విషయాన్ని తెలిపారు.

## సిరికొండలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి

# భూమి పూజ చేసిన ఇందిరమ్మ కమిటి సభ్యులు

**సిరికొండ జూన్ 9, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రం లో సోమవారం ఇందిరమ్మ కమిటి సభ్యులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణానికి భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మహా యజ్ఞం రాష్ట్రం లో ప్రతి పెద వారికి ఇళ్లు ఉండాల ని తపించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఆదేశాల తో బో థ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో సిరికొం డ కు కేటాయించి 38 ఇళ్ల కు భూమి పూజ చేసి పనులను ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచం లక్ష్మన్ తెలి పారు. ఇందులో సిరికొండ ఇం దిరమ్మ కమిటీ సభ్యులు ఎంపీ డీఓ ఆద్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ చేసి లబ్ధి దారులకు ప్రొసీడింగ్(పట్టాలు) కాపీలు ఇచ్చినట్లు తెలిపారు. మళ్ళీ మరో విడత లో కూడా అర్హులైన వారికి ఇళ్లు ఇచ్చే బా ధ్యత ప్రజా పాలన ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఒరగంటి పెంటన్న, పూసం సత్యనారా యణ,కొలపురి గురుమూర్తి, జెల్లా సుజాత-సతీష్,కంచం రాజమణి-లక్ష్మన్, ఉపాధి హా మీ పథకం ఏపిఓ బీంరావ్, పంచాయతీ సెక్రటరీ సూర్య ప్రకాష్, కారోబారి ప్రవీణ్, బొడ్డు దత్తు, గుగ్గిళ్ల స్వామి, సిరికొండ గ్రామస్తులు పాల్గొ న్నారు.





## భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బెల్లంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లో భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాండూర్ తాసిల్దార్ జ్యోత్స్నసూచించారు.తాండూరు మండలం నర్సాపూర్ గ్రామపంచాయతీ లో గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**బెల్లంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈసా ఆధ్వర్యంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల, బడుగు వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ అభయంగా ఉంటుందని స్పష్టం చేశారు. నిరుపేదలకు కష్టం కాకూడదని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు.




## కార్మికులకు అవసరమైన మందులు సరఫరా చేయాలి

**బెల్లంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి)** సింగరేణి కార్మికులకు అవసరమైన మందులను సింగరేణి యాజమాన్యం వెంటనే సరఫరా చేయాలని ఏఐటీయూసీ నాయకులకు కోరారు. ఈ మేరకు సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మధు కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రతి నెల మందుల సరఫరా లేకపోవడంతో రెండు నెలలుగా మందు నిల్వలు తగ్గిపోయాయని పేర్కొన్నారు. దీర్ఘకాల వ్యాధులకు 10 రోజులకు మాత్రమే మందులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..

## అతిథి ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

**బెల్లంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి)** కేజీబీవీ వేమనపల్లి యందు ఇంటర్లో ఎం ఎల్ టి బోధన చేయుటకు పూర్తి తాత్కాలిక పద్ధతిలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ మయూరి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఎంఎల్ టి ఆంగ్లంలో బోధించేందుకు అనుభవం కలిగిన ఉపాధ్యాయురాలు కావాలని పేర్కొన్నారు. ఈ నెల 10, 11 తేదీల యందు అర్హత అనుభవం పత్రాలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కొరకు కేజీబీవి సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వం జారీ చేసిన జీవో 49ని వెంటనే రద్దు చేయాలి

### గిరిజనులపై అటవీశాఖ అధికారుల వేధింపులు నిలిపివేయాలి

### రిలే నిరాహార దీక్షకు మద్దతుగా బహుజన సమాజ్ పార్టీ బహుజన సమాజ్ కమిటీ మద్దతు తెలిపారు

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 09 ప్రజా జ్యోతి** కొమురం భీం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆదిమ గిరిజన భూరక్షణ పోరాట కమిటీ,రాజ్ గోండ్ సేవా సమితి గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్షకు మద్దతు పలికారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో పోడు వ్యవసాయం చేస్తున్న రైతులపై అటవీ శాఖ అధికారులు అక్రమ కేసులు పెట్టి దౌర్జన్యాలు చేస్తున్నారనీ కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తులుగా అధికారులు పనిచేస్తున్నారు ఆదివాసి గ్రామాల్లో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ నిరసన తెలిపారు ఆదివాసీల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదం తో గిరిజన హక్కులు సాధించిన అమరజీవి కొమురం భీం పోరాటాన్ని గుర్తు చేశారు ఆదివాసి గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ అధికారులు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు ఆదివాసుల కోసం మేము అండగా ఉంటా అని ఇప్పటికైనా అధికారులు స్వేచ్ఛగా గిరిజనుల హక్కులకు అడ్డు రాకుండా శాంతి యుతంగా ఉండాలని లేని యెడల పరిస్థితి ఉదృతం చేసే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు ప్రభుత్వం పునర్ ఆలోచించి జీవో 49 ని వెంటనే రద్దుచేసి జిల్లాలో టైగర్ జోన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు మరియు గిరిజనుల న్యాయ పోరాటానికి బహుజన సమాజ్ పార్టీ మరియు బహుజన సమాజ్ కమిటీ మద్దతు తెలిపారు ప్రభుత్వం పులుల సంరక్షణకు చేపడుతున్న శ్రద్ధ ఆదివాసి అమాయక ప్రజల జీవన స్థితిగతుల పైన ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదని ప్రశ్నించారు ప్రభుత్వం జారీ చేసిన జీవో 49ను వెంటనే రద్దుచేసి ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో నాయకులు తుకారం బుక్కే రాజు సుధాకర్ మరియు వివిధ గిరిజన గిరిజనేతర పోరాట సమితి సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఔషధాలను పూర్తిస్థాయిలో సరఫరా చేసి కార్మికులకు అందించాలి



**రామకృష్ణాపూర్, జూన్ 9, (ప్రజాజ్యోతి):** సింగరేణి యాజమాన్యం ఔషధాలను పూర్తిస్థాయిలో సరఫరా చేసి కార్మికులకు అందించాలని కోరుతూ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ ప్రసన్న కుమార్ కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మూష్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, మందమరి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర నారాయణ లు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలో వేలకోట్ల లాభాలు అర్జిస్తున్న కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు పదవి విరమణ పొందిన కార్మికులకు దీర్ఘ కాలిక వ్యాధులకు సంబంధించిన ఔషధాలు గత రెండు నెలలుగా పూర్తిస్థాయిలో సరఫరా లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయంపై పలు దాఫాలుగా యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన నేటికి సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఔషధాలు సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడం వల్లన నెలకు ఇవ్వాల్సిన ఔషధాలను 10 రోజులకు కుదించి ఇవ్వడం జరుగుతుందని, దీనివల్లన కార్మికులు అసంతృప్తితో ఉన్నారన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి ఔషధాలను పూర్తిస్థాయిలో సరఫరా చేసి కార్మికులకు అందించాలని కోరారు. లేనిపక్షంలో గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, మందమర్రి బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్, నాయకులు బట్టు సంపత్, అఫ్రోజ్ ఖాన్, అడ్డు శ్రీనివాస్, గజ్జి రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్తోనే పేదలకు లబ్ధి

**బెల్లంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల్ జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లో నిరుపేదలకు గూడు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశ పెట్టిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రవీందర్ అన్నారు. తాండూర్ మండలం నీలాయపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఇళ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి భూమిపూజ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలకు లబ్ధి జరుగుతుందన్నారు.



## గ్రంథాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

### జిల్లా గ్రంథాలయ ఇంచార్జ్ కార్యదర్శి

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 09 ప్రజా జ్యోతి** కొమురం భీం జిల్లా కేంద్రంలో గ్రంథాలయం ప్రజలకు పాఠకులకు విద్యార్థులకు ఉద్యోగ పరీక్షలకు ఎంతగానో ఉపయోగంగా ఉంది జిల్లాలో 9 మండలాలలో మండల గ్రంథాల శాఖ లు ఉన్నాయి మూడు మండలాలకు మంజూరు ప్రతిపాదనలో ఉన్నాయి గ్రంథాలయాలకు సొంత భవనాలు లేకపోవడం జిల్లాలో సిబ్బంది కొరతతో కొంతవరకు ఇబ్బంది గా ఉండటం చాలా బాధాకరం జిల్లా గ్రంథాలయ ఇన్చార్జి కార్యదర్శి గ్రంథాలయాలకు ప్రత్యేక నిధుల సేకరణకు ప్రత్యేక దృష్టిచారించి గ్రంథాలయాలకు సొంత భవనాలు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు

## మైనార్టీ కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం



**బెల్లంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నీరు తెలిపారు సోమవారం ఆమె మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరంలో మైనారిటి విద్యార్థినుల నుంచి అడ్మిషన్లు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈనెల 12 లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.